# టైల్స్‌తో ఇళ్లకు కొత్త సొగసులు

ఇంటిని నిర్మించుకోవడంతో పాటు అందంగా తీర్చిదిద్దుకోవడం ఒక కళ. ఇంటి అందానికి ఇంట్లో వేసే ఫ్లోరింగ్‌ను ప్రధానంగా చెప్పుకోవాలి. ఫ్లోరింగ్, ఎలివేషన్, బాత్రూమ్, టాయిలెట్స్‌లో వాడే కొళాయిలు, షవర్స్ అన్నింటిని కొత్త కొత్త మోడల్స్‌లో అందిస్తుంది నెల్లూరు పెద్దాస్పత్రికి ఎదురుగా ఏర్పాటు చేసిన ఎస్.వి.టైల్‌హౌస్ షోరూం. జాన్సన్ కంపెనీకి చెందిన వివిధ రకాల టైల్స్ ఇక్కడ దొరుకుతున్నాయి. ఇంటిని అందంగా, తగిన సౌకర్యాలతో ఏర్పాటు చేసుకొనే వారికి కావలసిన నీళ్లను అందించే కొళాయి, షవర్‌తో పాటు ఎఫ్‌ఎం రేడియో సౌకర్యం వుంది. చూడటానికి చిన్నదిగా వుండే షవర్ ఎన్‌క్లోజర్ ఒక మూలగా ఒదిగిపోతుంది. ముప్పయి వేల రూపాయల నుంచి రెండున్నర లక్షల రూపాయల్లో ఈ షవర్ ఎన్‌క్లోజర్స్ లభ్యమవుతున్నాయి. జకాట్ బాత్ టబ్ డెబ్బయి వేల రూపాయలు. విశాలంగా, గ్లాస్‌తో డిజైన్ చేసిన ఇంపోర్టెడ్ వాష్‌బేసిన్స్ చూపరులను ఇట్టే ఆకర్షిస్తున్నాయి. రెండువేల నుంచి ఏడు వేల రూపాయల్లో ఇంపోర్టెడ్ వాష్‌బేసిన్స్ ప్యానెల్స్ ఐరన్, ఉడ్‌తో తయారు చేసి షవర్ ఏర్పాటుతో వుండేవి ఇక్కడ దొరుకుతున్నాయి. ఇక టైల్స్ విషయానికి వస్తే ఎన్నెన్నో రకాలు లెక్కలేనన్ని డిజైన్లు, సైజుల్లో వున్నాయి. మార్బొనైట్ పేరుతో వండర్‌వాల్ టైల్స్, బాత్రూంలలో నీళ్లు పడినా జారకుండా వుండేందుకు పాలిష్ చేయని టస్కాటైల్స్, మిలాన్ పేరుతో గోడలకు అంటించే టైల్స్ చదరపు అడుగు 40 నుంచి నాలుగు వందల రూపాయల వరకు రకరకాల రంగులు, డిజైన్లలో వున్నాయి. పరిశ్రమలు, ఇతరత్రా షాపుల్లోయాసిడ్,



ఇక్కడ మంచి మంచి డిజైన్లలో టైల్స్, వాష్‌బేసిన్లు, బాత్‌టబ్‌లు ఆకట్టుకునేలా వున్నాయి. వేడినీళ్లు, చల్లని. నీళ్లను అందించే షవర్లకింద స్నానం చేయడంతో పాటు వీనుల విందైన సంగీతాన్ని వింటుంటే ఎంత హాయిగా వుంటుందో చెప్పబని లేదు. స్నానం చేస్తూ ఇష్టమైన పాటలను వినే సౌకర్యం ఎస్.వి.టైల్స్‌లో వుండే షవర్ ఎన్‌క్లోజర్స్‌లో వుంది. ఈ ఎన్‌క్లోజర్‌లో స్నానా వున్నాయి. మయసభను తలపించేలా సెన్సార్ కొళాయిలు ఇక్కడున్నాయి. నీటి కోసం కొళాయిలను తిప్పాల్సిన పని లేదు. సెన్సార్ కొళాయి ముందు చేతులను వుంచినట్లయితే ఆటోమ్యాటిక్‌గా నీళ్లు రావడం, చేతులను తీసివేయగానే నీళ్లు ఆగిపోవడం జరుగుతుంది. అబ్బురపరిచే ఈ కొళాయిలు 6,500 నుంచి 12వేల రూపాయల వరకు ధర పలుకుతున్నాయి. గోడకు తగిలించుకొనే షవర్ గ్రీసు మరకలు పడినా చెడిపోకుండా, దెబ్బతినకుండా వుండేలా ప్రత్యేకంగా తయారు చేసిన ఎండ్యూరా టైల్స్, సిరామిక్ టైల్స్, ఎలివేషన్ టైల్స్, బార్డర్ టైల్స్ అందరికీ అందుబాటైన ధరల్లో అమ్ముతున్నట్లు ఎస్.వి.టైల్‌హౌస్ నిర్వాహకులు బి.వి.రమణారెడ్డి చెప్పారు. పిల్లల కోసం ప్రత్యేకంగా జాన్సన్‌కంపెనీ జూనియర్స్ పేరుతో తయారు చేసిన లెట్రిన్ షీట్లు తమ వద్ద దొరుకుతాయన్నారు.



కాంట్రాక్టర్ పులిచి శ్రీనివాసులు మనుమరాలు కౌశప్రత్యూష, అభిషేక్‌ల వివాహం ఫిబ్రవరి 3వతేది హైదరాబాద్‌లోని మాదాపూర్ శిల్ప కళా వేదికలో ఘనంగా జరిగింది.



నెల్లూరు నారాయణ మెడికల్ కాలేజీలో క్యాథ్‌ల్యాబ్‌ను ప్రారంభిస్తున్న కేంద్ర ఆరోగ్యశాఖ సహాయ మంత్రి పనబాక లక్ష్మి



నేదురుమల్లి జనార్దనరెడ్డి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని నెల్లూరులో వికలాంగులకు బట్టలు పంచుతున్న సి.వి.శేషారెడ్డి. ప్రక్కన కార్యక్రమ నిర్వాహకుడు నేదురుమల్లి యువసేన నాయకుడు బుర్లా నాగార్జునరెడ్డి, ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, సుధాకర్.


ఏ దేశ మేగినా
ఎంతెత్తు కెదిగినా
జన్మభూమిని
'జమీన్‌రైతు'ను
మరవక పోవడం
నెల్లూరీయుల
సాంప్రదాయం



జమీన్‌రైతు

పాఠకులకు

ప్రత్యేక కానుక

NIPPO Radium Torch

డెబ్బయ్ ఎనిమిదేళ్లుగా 'జమీన్‌రైతు'ను తమ అభిమాన పత్రికగా ఆదరిస్తున్న పాఠకులకు ఈ కొత్త సంవత్సరంలో కొంగ్రొత్త కానుకగా నిప్పో రేడియం టార్చ్‌లైట్ అందిస్తున్నాము. 1-1-2007 నుండి 31-3-2007 మధ్య సంవత్సర చందా చెల్లించిన వారందరికీ ఈ కానుక అందుతుంది!

చందా చెల్లించిన వెంటనే రశీదుతో పాటు కానుక అడిగి తీసుకోండి. ఇతర ప్రాంతాల నుంచి ఎం.ఓ. లేదా డి.డి. (చెక్కులు స్వీకరించబడవు) ద్వారా చందా పంపేవారు మా కార్యాలయానికి వచ్చి కానుక స్వీకరించాలి. కానుకను పోస్టులో పంపడం సాధ్యం కాదు.

సంవత్సర చందా రూ.200

జమీన్‌రైతు, వెంకటరమణ హోటల్ మిద్దెపైన, పొగతోట, నెల్లూరు - 524 001.

సాహసోపేత వార్తా చిత్రిక - జమీన్‌రైతు వారపత్రిక


# లక్ష్మీపూజతో అష్టైశ్వర్యాలు

లక్ష్మీదేవి వివిధ రూపాల్లో వుంటుంది. లక్ష్మీదేవిని పూజించినట్లయితే సకల ఐశ్వర్యాలు లభిస్తాయని, అందులోనూ వైభవలక్ష్మిని పూజించినట్లయితే ఆ ఇంట లక్ష్మీదేవి కొలువై వుంటుందని పండితులు చెబుతారు. వైభవలక్ష్మిని ఎవరైతే

## ఇహము - పరము

నిష్ఠతో పూజిస్తారో వారికి అష్టఐశ్వర్యాలు లభిస్తాయి. శ్రీవైభవలక్ష్మీదేవి స్వరూపమే ఐశ్వర్యం. ఐశ్వర్యానికి ప్రతిరూపం బంగారం కాబట్టి బంగారంతో వైభవలక్ష్మిని పూజించాలి. బంగారాన్ని పెట్టి పూజచేసే శక్తిలేని వారు వెండితో చేసిన అమ్మవారి ప్రతిమను, లేకుంటే రూపాయి బిళ్లను అమ్మవారి ప్రతిమగా పెట్టి పూజా కార్యక్రమాలు నిర్వహించవచ్చు. పూజా కార్యక్రమాలకు ముందు పసుపుతో లక్ష్మీగణపతికి పూజ చేసిన తర్వాత అమ్మవారి ప్రతిమకు పాలు, పంచామృతాలతో అభిషేకం చేయాలి. అనంతరం అమ్మవారిని ధ్యానిస్తూ పూజ చేయాలి.

పద్మాంగే పద్మ పద్మేశ పద్మవాసినీ
పద్మపత్రా విశాలాక్షీ పాతుమాం
పరమాంసదా
శ్రీవైభవలక్ష్మీదేవ్యేనమః

అంటూ అమ్మవారిని ఎర్రగులాబీ పూలతో, అష్టోత్తర సహస్రనామ పూజలు చేయాలి. పూజ అనంతరం కర్పూర నీరాజనం సమర్పించాలి. పసుపు కుంకుమలు అమ్మవారికి ప్రీతికరం. వీటితో పాటు వడపప్పు,పానకం,



బెల్లపు పొంగలి, టెంకాయ, ఐదురకాల పండ్లు, పసుపుకొమ్ములు, తాంబూలం అమ్మవారికి నైవేద్యంగా పెట్టాలి.

తొరువ 14వ పేజీలో



**మేషం** (అశ్వని, భరణి, కృత్తిక 1 పాదం)

ఊహించని బాధ్యతలు నెత్తిన పడతాయి. శ్రమ అనిపించినా నెట్టుకొని రాగలరు. ఆరోగ్య విషయంలో జాగ్రత్తగా వుండాలి. కుటుంబ సభ్యుల తోడ్పాటు వుండదు. ధనాదాయం విషయంలో లోటు లేకున్నా ఖర్చులధికం. వృత్తిలోని వారికి బాగుంటుంది. వ్యాపారులకు బాగుండదు. ఉద్యోగులు, అధికారులతో జాగ్రత్తగా వుండాలి. గృహస్థులకు కళత్రంతో బాధలుంటాయి. విద్యార్థులకు కొంత బాగుంటుంది.



**వృషభం** (కృత్తిక 2,3,4 పా., రోహిణి, మృగశిర 1,2 పా.)

మానసిక ఆందోళనకు గురవుతారు. తమ వాళ్లే శత్రువులైనట్లు భావిస్తారు. అన్నివైపులా దూషణ వుంటుంది. గాయాలు వుంటాయి. కుటుంబ సభ్యుల మధ్య అవగాహన బాగుంటుంది. వ్యాపారులు, వృత్తిపరులు కూడా లాభాలార్జిస్తారు. విద్యార్థులకు వినోద కార్యక్రమాలతో పాటు విద్యాభ్యాసం కూడా చక్కగా వుంటుంది. వివాహ ప్రయత్నాలు ఫలిస్తాయి. ఉద్యోగులకు, గృహిణులకు బాగుంటుంది.



**మిథునం** (మృగశిర 3,4 పా., ఆర్ద్ర, పునర్వసు 1,2,3 పా.)

ఆరోగ్య లోపముండదు. భార్యాభర్తల మధ్య సంబంధం బాగుంటుంది. కుటుంబ సభ్యుల సహాయ సహకారాలుంటాయి. ఆదాయ లోపం లేకున్నా ఖర్చులధికం. రుణాలు తీరుతాయి. పై అధికారులు, ప్రభుత్వాధికారుల ఆదరణ లభిస్తుంది. వ్యాపారులు, వృత్తిలోని వారు నూతన ప్రణాళికలు నిర్మిస్తారు. గృహిణులకు శ్రమ వున్నా బంధుమిత్ర సమాగమం కొంత తృప్తినిస్తుంది. విద్యార్థులు చక్కగా చదువుకొంటారు.



**కర్కాటకం** (పునర్వసు 4 పాదం, పుష్యమి, ఆశ్లేషలు)

ఎదురు చూసినవి ఈ వారంలో పొందే అవకాశాలున్నాయి. మానవ సంబంధాలు చక్కగా వుంటాయి. నూతనోత్సాహంతో పనులు సాధిస్తారు. ఉద్యోగులకు మార్పిడి అవకాశాలున్నాయి. వ్యాపారులు జాగ్రత్తగా అడుగు వేయడం వల్ల అధిక లాభాలు పొందుతారు. గృహోపకరణాలు పాడవడం, రిపేరుకు రావడం జరుగుతుంది. బంధువుల ప్రవర్తన మూలంగా గృహిణులు ఆందోళనకు గురవుతారు. విద్యార్థులకు బాగుంటుంది.



**సింహం** (మఖ, పుబ్బ, ఉత్తర 1వ పాదం)

గాయాలు, ప్రమాదాలుంటాయి. సోదరుల మూలంగా ఖర్చు అవకాశాలున్నాయి. భార్యమూలక గొడవలుంటాయి. ఊహించని ఖర్చుల వల్ల ఆదాయ, వ్యయాల సమతుల్యత తగ్గుతుంది. ఆకస్మిక ధనలాభాలుంటాయి. స్పెక్యులేషన్ లాభిస్తుంది. వ్యాపారులకు మందకొడిగా వుంటుంది. వృత్తిలోని వారికి పోటీ పెరగడం వల్ల కొంత ఆశాభంగం కల్గుతుంది. దొంగచాటు మనుష్యుల వల్ల ఉద్యోగులకు కష్టాలుంటాయి.



**కన్య** (ఉత్తర 2,3,4 పా., హస్త, చిత్త 1,2 పా.)

ఊపిరితిత్తులకు సంబంధించిన వ్యాధులుంటాయి. వాహనాలు జాగ్రత్తగా నడపాలి. మానసిక ఆందోళనకు గురవుతారు. కళత్ర సుఖం చక్కగా వుంటుంది. ధన విషయంలో జాగ్రత్త అవసరం. స్పెక్యులేషన్ జోలికి పోవద్దు. వ్యాపారులకు, మానవ సంబంధాలలోని వారికి బాగుంటుంది. పథకాలు ఫలవంతమవుతాయి. అప్పులు తీరుతాయి. ఉద్యోగులకు రావలసిన బాకీలు వసూలవుతాయి.

# వారఫలాలు

*తేది 24-2-2007 నుంచి 2-3-2007 వరకు రవి, బుధ, రాహువులు కుంభంలో; శుక్రుడు మీనంలో; కుజుడు మకరంలో; గురువు వృశ్చికంలో; శని కర్కాటకంలో; కేతువు సింహంలో; వృషభ, మిథున, కర్కాటక రాశుల్లో చంద్రుడు సంచరిస్తారు.*

## పంచాంగం

25తేది వృషభ లగ్నం ఉదయం 11 నుంచి 12 గంటల మధ్య ఉపనయన, గృహారంభ, దేవతా ప్రతిష్ఠలకు, 26తేది మేష, వృషభ లగ్నాలు, 7 నుంచి 8 గంటల మధ్య మీనలగ్నం. 1తేది వృషభ, మీన లగ్నాలు. 2తేది తుల లగ్నంలో వివాహ, గృహప్రవేశాలకు సుముహూర్తాలున్నాయి.

### ఫిబ్రవరి తిథులు
### ఫాల్గుణ శుద్ధ

| | | |
|---|---|---|
| 24 శని | అష్టమి | రా.12.42గం.లవ |
| 25 ఆది | నవమి | రా.11.47గం.లవ |
| 26 సోమ | దశమి | రా.11.23గం.లవ |
| 27 మంగళ | ఏకాదశి | రా.11.35గం.లవ |
| 28 బుధ | ద్వాదశి | రా.12.09గం.లవ |
| 1 గురు | త్రయోదశి | రా.1.16గం.ల వ |
| 2 శుక్ర | చతుర్దశి | రా.2.48గం.ల వ |

**పి.ఎం.గోపాలాచారి,**
16/1020, పొగతోట, నెల్లూరు – 1.



**తుల** (చిత్త 3,4పా.,స్వాతి, విశాఖ1,2,3 పా.)

అధిక శ్రమ వల్ల ఒత్తిడి పెరిగే అవకాశాలున్నాయి. బంధుమిత్ర సమాగమం ఆనందాన్నిస్తుంది. కళత్ర అనురాగం చక్కగా వుంటుంది. ఖర్చులెక్కువగా వున్నా తృప్తి వుంటుంది. పిల్లల సర్వతోముఖాభివృద్ధి ఆనందాన్నిస్తుంది. వ్యాపారులకు చక్కని లాభావకాశాలున్న సమయం. లోహాలు, మినరల్ వ్యాపారులకు మంచి సమయం. ఉద్యోగులకు అధికారుల ఆదరణ లభిస్తుంది. గృహిణులకు మంచి రోజులు. విద్యార్థులకు బాగుంటుంది.



**వృశ్చికం** (విశాఖ 4పాదం, అనూరాధ, జ్యేష్ఠ)

ఆరోగ్యం చక్కగా వుంటుంది. బంధుమిత్ర సమాగమం వల్ల ఆనందముంటుంది. పిల్లల ప్రవర్తన కోపాన్ని కల్గిస్తుంది. ధనాదాయం చక్కగా వుంటుంది. రావలసిన బాకీలు వసూలవుతాయి. అప్పులు తీరుతాయి. గృహోపకరణాలు కొంటారు. ఇరుగుపొరుగు వారి సహాయం లభిస్తుంది. అధికారులు ప్రేమగా చూసుకొంటారు. బంధుమిత్రులకు సాయం చేస్తారు. వ్యాపారులు, వృత్తిలోని వారికి మంచికాలం.



**ధనుస్సు** (మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1పాదం)

కళత్ర మూలక సుఖశాంతులు కొరవడుతాయి. వృథా వాగ్వివాదం, మానసిక అశాంతి వుంటుంది. శారీరక బాధలుంటాయి. ధనాదాయ విషయంలో లోపం వుండదు. స్పెక్యులేషన్ జోలికి పోవద్దు. వ్యాపార రంగంలోని వారు శుభ ఫలితాల్ని పొందుతారు. వృత్తిలోని వారికి బాగుంటుంది. ఉద్యోగులకు శుభకరమైన కాలం. తోటివారితో, అధికారులతో సత్సంబంధాలుంటాయి. గృహిణులకు సుఖశాంతుల లోపం వుంటుంది.



**మకరం** (ఉత్తరాషాఢ 2,3,4 పా., శ్రవణం, ధనిష్ఠ 1,2 పా.)

చెవి, గొంతు, ముక్కు బాధల నుంచి ఉపశమనం. బంధువులతో వాగ్వివాదానికి దిగొద్దు. కళత్రంతో గొడవలు పడవద్దు. అనుకొన్న సమయానికి రుణ రూపంలో ధనప్రాప్తి. స్పెక్యులేషన్ లాభిస్తుంది. వ్యాపారులకు పోటీ తగ్గుముఖం పట్టి ఆదాయాలుంటాయి. వృత్తిలోని వారు నూతన పథకాల ద్వారా అభివృద్ధి చెందుతారు. ఉద్యోగులకు వేతనాలు పెంచే అవకాశాలున్నాయి. గృహిణులకు కొంత ఇబ్బందులుంటాయి.



**కుంభం** (ధనిష్ఠ 3,4 పా., శతభిష, పూర్వాభాద్ర 1,2,3 పా.)

వాతపు నొప్పులు, పైత్య ప్రకోపం వుంటుంది. బంధువర్గం సుముఖంగా వుంటుంది. రావలసిన డబ్బు చేతికందుతుంది. వివిధ కోణాల్లో మీరెదుర్కొన్న పోటీ, ఇబ్బందులు తొలగుతాయి. రావలసిన ఆదాయం చేతికందక పోవచ్చు. వృత్తిలోని వారు లాభపడతారు. ఉద్యోగులకు ప్రమోషన్స్, ట్రాన్స్‌ఫర్స్ వుంటాయి. కళత్ర ప్రవర్తన, మాటలు అశాంతిని రేకెత్తిస్తాయి. విద్యార్థులకు చదువు చక్కగా సాగుతుంది.



**మీనం** (పూర్వాభాద్ర 4 పాదం, ఉత్తరాభాద్ర, రేవతి)

ఆరోగ్య లోపంతో పాటు శరీరంలో బలం తగ్గుతుంది. మానసికంగా కూడా అశక్తత వుంటుంది. శారీరక మానసిక శక్తుల్ని వుత్తేజపర్చే మందులు వాడాలి. ధనప్రాప్తి తగ్గుముఖం పడుతుంది. బంధుమిత్ర వర్గం ఒత్తిడి వుంటుంది. డబ్బుకు కటకట వుంటుంది. అప్పులిచ్చిన వారి ఒత్తిడి వుంటుంది. వృత్తిలోని వారు కక్షిదారులతో జాగ్రత్తగా వుండాలి. ఉద్యోగులు తమకు రావలసిన వాటికోసం నిరీక్షించాలి. విద్యార్థులకు బాగుండదు.

# వాయువ్యం వీధి చూపు ఆర్థికం, హోదాల పెంపు!

**వాస్తు సందేహాలు- సమాధానాలు**
**ఆచార్య సుబ్రహ్మణ్య మహర్షి**
**జమీన్‌రైతు, నెల్లూరు -1**

డి.పెంచలయ్య — రాపూరు

* ఇంటికి పశ్చిమం మూల వీధి పోతున్నది. పిల్లలు చిన్నవాళ్లు. ఇల్లు మార్చమంటారా?

ఇలా వుంటే వాయువ్యం వీధి చూపన్నమాట. డబ్బు, హోదా పెరుగుతాయి. పిల్లల్లో ఒకరు చాలా గొప్పవారవుతారు. ఇల్లు మార్చకండి.

ఎ.కొండయ్య — సూళ్లూరుపేట

* నిలకడ లేదు. ఆర్థికం, సంసారమూ అంతే. కొత్తగా ప్లాటు కొన్నాను.

అపార్టుమెంటులోని ప్లాటు వాయువ్యం పెరిగింది. ఇల్లు మార్చండి.

డి.లావణ్యారెడ్డి — హైదరాబాద్

* ఇంటికెదురుగా వినాయక స్వామి గుడి వుంది? ఇంటికి మంచిదేనా?

మంచిదే. ఎలాంటి దోషం లేదు. అయితే మీ వాయువ్య ద్వారాన్ని మార్చి ఆగ్నేయంలో పెట్టండి.

ఎ.అరుణ — తాడిపర్తి

* మా యింటికి ఈశాన్యం ప్రహరీలో స్నానాల గది వుంది?

ఇంటికావల ఈశాన్యంలో ఏ నిర్మాణమూ వుండకూడదు. మీకు ఆర్థిక, ఆరోగ్య నష్టాలు కలుగుతాయి.

ఎస్.రామమూర్తి — చెన్నై

* ఎదురు వీధి వుంటే గేటు పిల్లర్ మీద 'శివలింగం' చిన్నది వుంచాము.

రాతి విగ్రహాలు పూజాదికాలు లేకుండా అలంకార ప్రాయంగా అట్లా వుంచడం సరికాదు. అరిష్టం కూడా.

రషీద్ అహ్మద్ — నెల్లూరు

* ఇల్లు కట్టిన మూడు మాసాల్లోగా పెద్ద దిక్కు చనిపోయారు? ప్లాను పంపిస్తున్నాను.

నైరుతి దోషాలు మృత్యు సదృశ్యాల్లాంటివి. సెప్టిక్ ట్యాంకు తీసివేయండి.

డి.కృష్ణమూర్తి — చిత్తూరు

* మా ఇల్లు నాలుగు రోడ్ల కూడలి. ఇల్లు మళ్లీ పొడిగించలేకపోయాము. ఆర్థికం అంతంత మాత్రమే!

తూర్పు, ఉత్తరాలు ఆగ్నేయం, వాయువ్య దిశ దృష్టి మీ యింటి పైన వుంది. ఇట్లా దిక్ దోషాలు తగలకుండా ఇల్లు కట్టుకోవాలి. ఇప్పుడిక ప్రహరీ సరిచేసుకోవడమే మార్గం.

కె.శారదా — ఒంగోలు

* ఇంటి నిర్మాణంలో ఈశాన్యంలో ఎలాంటి నిర్మాణాలు రావాలి?

గృహాల్లో ఈశాన్యంలో దేవుడి గది వీలు కానప్పుడు, డ్రాయింగ్ రూం, చాలా అత్యవసరమనుకున్నప్పుడు పిల్లల రీడింగ్ రూంలు రావాలి.

బి.రజనీరెడ్డి — చెన్నై

* తులసికోట దృష్టి సింహద్వారానికి తలగవచ్చా?

'తులసికోట' సింహద్వారానికి తగలకూడదు. సింహద్వారానికీ గేటుకీ అటు, ఇటువైపులుగా వుండాలి.

**జమీన్‌రైతు**
పొగతోట, నెల్లూరు - 524 001
ఫోన్: 0861 - 2327354

**చందా**
సంవత్సరానికి రూ.200లు
విదేశాలకు రూ.1000లు
చెక్కులు స్వీకరించబడవు.

**కవిత**

## ధరల దరువులు

అంగటి సరకులు అన్నీ
నింగికి తల ఎత్తి చూపి నిక్కుతు చూసెన్;
అంగిట్లో చప్పిడి మెతుకులు
మింగుడు పడధిక్కరించె నిజము జయంపు!

ఉప్పు పప్పులు చూస్తే
గుప్పంటూ మండుతుంటూ నిప్పులు చెరిగెన్;
తుప్పయినా యిక పిరిమే
ముప్పాయెను బతుకు మనకు నిజము జయంపు!

ఎర్రగడ్డలు ఎరుపెక్కెను
బిర్ర బిగిసిన ధరలతోటి చుర్రనిపించెన్;
తుర్రున ఎగిరెను ఎగిసెను
జుర్రను ఏముంది గంజి నిజము జయంపు!

చక్కెర బొక్కెడు లేదు
ఉక్కిరి రుచి మారిపోయె ఉల్వాసీదా;
ఉక్కిరిబిక్కిరి అయితిమి
దిక్కెవరు యిపుడు మనకు నిజము జయంపు!

పట్టెడు బియ్యము కొనుటకు
పుట్టెడు అడ్డంకులాయె పూటకు పూట;
తుట్టమారా లేవు నూకలు
నిట్టాడికి మీసమొచ్చె నిజము జయంపు!

గుడ్డూ బ్రెడ్డూ లడ్డూ
తెడ్డిరిగెను తిరిగి చూడ నేటికి నేడు;
వడ్డే యిక అసలు మొదలు
చెడ్డీలు కూడా మిగలవు నిజము జయంపు!

– జయంపు కృష్ణ

## ట్రాఫిక్ హరికథ

7వ పేజీ కొరవ

న్యాయవాదులు, జడ్జీలు, కక్షిదారులు డివైడర్లు, పిట్టగోడ నిర్మాణం కారణంగా ఒకటిన్నర కిలోమీటరు చుట్టిరావాల్సి వస్తుంది. దక్షిణం వైపు నుంచి కోర్టుకు వచ్చే వారికి మార్పులు ఉపయోగ కరంగా వున్నా, ఉత్తరం వైపు నుంచి వచ్చేవారు మాత్రం ట్రాఫిక్ పోలీసులను శాపనార్థాలు పెడుతున్నారు. అదేవిధంగా విఆర్‌సి సెంటర్‌లో అంబేద్కర్ విగ్రహం వద్ద ట్రాఫిక్‌ను అనుమతించక పోవడం, 4వ పట్టణ పోలీస్ స్టేషన్ ప్రక్కన సాగే రోడ్డును పూర్తిగా మూసివేసి కేవలం పోలీసులే వినియోగించుకోవడం విమర్శలకు దారితీస్తుంది. ఆత్మకూరు బస్టాండ్ వైపు నుంచి వచ్చే బస్సులను కొత్తహాలు సెంటర్ నుంచి విజయమహల్ గేటు ప్రక్కకు మళ్లించడం వంటి చర్యలతో నగర ప్రజలు నరకయాతన అనుభవిస్తున్నారు. విజయమహల్ గేటు ప్రక్కకు బస్సులు మళ్లించడంతో ట్రంకురోడ్డు, కలెక్టరేట్‌కు వివిధ పనుల నిమిత్తం వచ్చే ప్రజలు అధిక ఛార్జీలు చెల్లించి ఆటోలు, రిక్షాలను ఆశ్రయించక తప్పడం లేదు. మద్రాస్ బస్టాండ్ నుంచి కెవిఆర్ పెట్రోల్ బంకు వరకు నిర్మించిన పిట్టగోడతో పాటు కెవిఆర్ పెట్రోల్ బంకు నుంచి ఎల్‌ఐసి కార్యాలయం వరకు కొత్తగా పాత డివైడర్లు పెట్టారు. ఈ డివైడర్లను ఒక క్రమంలో ఏర్పాటు చేయకుండా అక్కడక్కడా ఏర్పాటు చేశారు. రాత్రి సమయంలో రోడ్డుపై వెలుతురు లేక డివైడర్లు కనిపించక ద్విచక్ర వాహనదారులు ప్రమాదాలకు లోనవుతున్నారు.

నగరంలో ట్రాఫిక్ సమస్యను పరిష్కరించే దిశగా మార్పులు చేపట్ట డానికి ట్రాఫిక్ అడ్వయిజరీ కమిటీ వుంది. అయితే ఈకమిటీ ఏనాడు కూడా సమావేశమై సుదీర్ఘంగా చర్చించిన దాఖలాలు లేవు. ఈ కమిటీ ప్రస్తుతం వుందో లేదో కూడా నగర ప్రజలకు తెలియదు. ప్రమాదాలు జరగకుండా నిర్మించిన పిట్టగోడను పాదచారులు, మహిళలు దాటలేక ఇబ్బందులు పడుతున్న దృష్ట్యా అక్కడక్కడా దారి ఏర్పాటు చేసి ప్రజలకు ఇబ్బంది లేకుండా చూడాల్సిన బాధ్యత జిల్లా ఎస్పీ స్వీకరించక తప్పదు. లేకుంటే ఆయనే ట్రాఫిక్ మార్పు మూలంగా ప్రజలు పెడుతున్న శాపనార్థాలకు బాధ్యత వహించక తప్పదు.

**In The Court of the Principal Senior Civil Judge, Nellore**

I.P.No:19/2006

1. Anem Ratnaiah
and 2 others... Petitioners

VS

Nasina Mallikarjuna
and 4 others... Respondents

**NOTICE**

To, R1 Nasina Mallikarjuna,
S/o Venkata Ramanaiah,
A-Block, Flat No:501, Dheeraj Heights,
Magunta Layout, Nellore.

పై నంబరున మీకు నోటీసు నిమిత్తం వాయిదా తే7-3-2007కి వేయబడ్డారు. పై వాయిదా దినమున మీరుగాని, మీ తరఫున వకీలు ద్వారా పై కోర్టు వారి ఎదుట ఉదయం 10-30 గంటలకు హాజరై మీకు గల అభ్యంతరము తెలుపుకోవలెను.
వాయిదా తేది: 7-3-2007

N.Sreenivasulu Reddy
Advocate for Petitioner, Nellore-1.

**IN THE COURT OF THE SPECIAL UNDER LAND GRABBING (PROHIBITION) ACT :: HYDERABAD**

**L.G.APPEAL No: 17 of 2006**

Between
Pelluru Ramachandraiah... Appellant
And
Byna Parandhamaiah
& Others... Respondents

To, Sri P.Polaiah S/o. Narsaiah,
Hindu, aged 42 years, R/o 25/1507,
Pragathi Nagar, Podalakur Road, Nellore.
Sir,

Please take notice the above Appeal stands posted to 13.03.2007 for your appearance. Please make it convenient to appear before the Honourable Court either Personally or through your Counsel at 10.30 AM on 13.03.2007, failing which the matter will be decided in your absence.

//By order of the Court//
K.Someswar Kumar, B.Mohan
Advocates
Flat No:502, Anandam Apartments, Gokul Nagar, Street No:1, Tarnaka, Secunderabad-17.

## చిల్డ్రన్స్ పార్క్

7వ పేజీ కొరవ

మహానుభావుడు తనకు లాభమొచ్చే రీతిలో స్విమ్మింగ్ పూల్, జెయింట్ వీల్, కంప్యూటర్ గేమ్స్, క్యాంటీన్లు పెట్టుకొని మిగతా పార్కునంతా చెత్తచేసి పారేశాడు. చిన్న పిల్లలు ఆడుకొనే పరికరాలన్నీ రిపేర్లకొస్తే వాటివైపు చూడలేదు. లైట్లు కాలిపోతే కొత్తవి వేయించలేదు. చెట్లు, పచ్చిక ఎండిపోతుంటే గమ్మునుండి పోయాడు. దీంతో స్కేటింగ్ రింక్, మ్యూజిక్ ఫౌంటేన్లు పూర్తిగా దెబ్బతినేశాయి. పార్కును ప్రతినిత్యం చిమ్మడం కూడా లేదంటే ఇక్కడ నిర్వహణ ఏ విధంగా వుందో అర్థం చేసుకోవచ్చు. పాడుపడి పోయిన పార్కుకు శని, ఆదివారాలు తప్ప మిగతా సెలవు రోజుల్లో జనం రావడం లేదు. దీంతో చీకటి పడితే చాలు పార్కు వ్యభిచారుల స్వర్గధామంగా మారింది. నిర్వాహకులు కొన్ని చెట్ల పొదలను మాత్రం కొట్టకుండా వీరికోసమే పెంచుతున్నట్లుంది.

## అష్టైశ్వర్యాలు

4వ పేజీ కొరవ

పూజాది కార్యక్రమాల అనంతరం ముత్తైదువులకు తాంబూలం, శ్రీవైభవ లక్ష్మి పూజా పుస్తకాలివ్వాలి. ముఖ్యంగా గురు, శుక్రవారాల్లో సాయంత్రం వేళల్లో వైభవలక్ష్మి పూజ చేస్తుంటారు. ఈ పూజలు చేసి త్రికరణ శుద్ధిగా లక్ష్మీ దేవిని ధ్యానించడం వల్ల ఐశ్వర్యాలు లభించడంతో పాటు, వివాహం కాని స్త్రీలకు వివాహాది కార్యక్రమాలు జరగడం, కష్టాలు తీరడం, ధనాభివృద్ధి జరిగి సుఖశాంతులు లభిస్తాయని పురోహితులు సంపత్‌స్వామి చెప్పారు.

## జెంట్స్ అందాలు

8వ పేజీ కొరవ

తలు పడకుండా వుండేందుకు దోహదపడుతుంది. చర్మతత్వాన్ని బట్టి రకరకాల బ్యూటీ చికిత్సలు చేయాల్సి వుంటుంది. చేతివేళ్లతో చేసే మసాజ్ అతి ముఖ్యమైనది. ఒక క్రమ పద్ధతిలో దీన్ని చేయాల్సి వుంది. వెంట్రుకలు రాలిపోవడాన్ని అరికట్టేందుకు, చుండ్రు నివారించేందుకు ప్రత్యేక చికిత్సలు వున్నాయి. చుండ్రు తొలగించేందుకు, జుట్టు రాలిపోవడాన్ని అరికట్టేందుకు ఓజోన్ ట్రీట్‌మెంట్ మంచి ఫలితాన్ని ఇస్తుంది. రక్తప్రసరణ బాగా జరిగేలా చేయడంతో పాటు, స్టీమ్ మసాజ్, హెయిర్ కండిషనింగ్ ట్రీట్‌మెంట్ చేయాల్సి వుంటుంది. కళ్ల కింద నల్లటి వలయాలు, పిగ్మెంటేషన్ తొలగించేందుకు పలు ప్రక్రియలు వున్నాయి. బాడీ మసాజ్, కేరళ మసాజ్, కేరళ పంచకర్మ థెరపీ, చేతులకు మానిక్యూర్, కాళ్లకు పెడిక్యూర్‌లు మగవారికి చేస్తారు. అదేవిధంగా అందర్నీ ఆకర్షిస్తున్న హెయిర్ కలర్స్ ఔలెదన్ని రకాలున్నాయి. హెయిర్ కలర్స్ వేసుకొన్న తర్వాత హెయిర్ కలర్స్ షాంపులను వాడితేనే మంచి ఫలితాలు వుంటాయంటున్నారు కళ్యాణ్. మగవారు ఐబ్రోస్ చేసుకోవచ్చని, ఫేషియల్స్ చేయించుకొని ముఖారవిందాన్ని మరింత అందంగా తీర్చిదిద్దుకోవచ్చన్నారు. అయితే బ్యూటీ ట్రీట్‌మెంట్లు శిక్షణ పొందిన వారి వద్ద తీసుకుంటేనే మంచి ఫలితాలను ఇస్తాయంటున్నారు.





నెల్లూరు కస్తూరిదేవినగర్‌లో రవి డయాబెటిస్ రిసెర్చ్ సెంటర్ నూతన భవనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే వివేకానందరెడ్డి. ప్రక్కన హాస్పిటల్ అధినేత డాక్టర్ రవిశంకర్, మేయర్ పులిమి శైలజ, సి.వి.శేషారెడ్డి, డాక్టర్ జెట్టి శేషారెడ్డి.



తూర్పు రాయలసీమ పట్టభద్రుల నియోజకవర్గం నుంచి ఇండిపెండెంట్‌గా పోటీ చేస్తున్న నెల్లూరు ఛార్టెడ్ అకౌంటెంట్ ఆమంచర్ల శంకరనారాయణ తన నామినేషన్‌ను చిత్తూరు జిల్లా కలెక్టర్ రావత్‌కు ఇస్తున్న దృశ్యం.




నేదురుమల్లి జనార్ధనరెడ్డి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని జొన్నవాడ దేవస్థానంలో పేదలకు స్వీట్లు పంచుతున్న జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు పందిళ్లపల్లి అరుణమ్మ.


ఒక నూతన శకానికి ఆరంభం...
2007లో నారాయణ
మరో ముందడుగు...

## లోయర్ క్లాసెస్ నుండే
## ఐ.ఐ.టి. ఓరియంటేషన్ అవసరమా ?

మీ సరియైన నిర్ణయం కోసం... మా విశ్లేషణాత్మక పరిశీలనలు

| 20 | 15 | 10 | 5 | 3 |
|---|---|---|---|---|
| సంవత్సరాల క్రితం... స్టూడెంట్స్ మోడల్ పేపర్స్ మాత్రమే చదివి IIT(JEE)లో ర్యాంకు సాధించేవారు. | సంవత్సరాల క్రితం... IIT(JEE)లో ర్యాంకు సాధించుటకు షార్ట్‌టర్మ్ కోచింగ్ తీసుకోవడం ప్రారంభమైంది. | సంవత్సరాల క్రితం... IIT(JEE)లో ర్యాంకు సాధించుటకు ఇంటర్‌తోపాటు కోచింగ్ తీసుకోవడం ప్రారంభమైంది. | సంవత్సరాల క్రితం... IIT(JEE)లో ర్యాంకు సాధించుటకు 10వ తరగతి నుండే కోచింగ్ తీసుకోవడం ప్రారంభమైంది. | సంవత్సరాల క్రితం... IIT(JEE)లో ర్యాంకు సాధించుటకు 8వ తరగతి నుండే కోచింగ్ తీసుకుంటేనేగానీ పోటీ తట్టుకోలేమని గమనించారు. |

పై వాస్తవాలు ప్రాథమిక స్థాయినుండే విద్యార్థులకు IIT(JEE)లో సమగ్ర శిక్షణ యొక్క ఆవశ్యకతను గుర్తించేలా చేసాయి.

కనుకనే...
**7 Years INTEGRATED IIT + OLYMPIAD PROGRAMME**

పై వాస్తవాలను పరిశీలించిన పిదప మీ పిల్లల ఉజ్వల భవిష్యత్తుకై మీరు సరియైన నిర్ణయం తీసుకోండి.

### స్కూల్‌లో మొత్తం విద్యార్థుల సంఖ్య 250 మాత్రమే
### స్కూల్‌లో టీచర్ - విద్యార్థుల నిష్పత్తి 1:8

అలసట లేకుండా ఎక్కువ సమయం విద్యనభ్యసించుటకు A/C తరగతి గదులు



ఆప్టిట్యూడ్ టెస్ట్
5 నుండి 9వ తరగతి వరకు చదువు విద్యార్థులకు
తేది : **25-02-2007** [2-00 p.m. to 4-00 p.m.]
MCQ - Mathematics : 60, Physical Science : 20+20
Separate Question Papers for CBSE, ICSE & State Syllabi
మధ్యాహ్నం 1-30 ని॥ల లోపు పరీక్షా కేంద్రమునకు హాజరు కావలెను.

నెల్లూరు క్యాంపస్ నందు చేరగోరు విద్యార్థులకు పరీక్షా కేంద్రాలు

| | |
|---|---|
| నెల్లూరు | నారాయణ కాన్సెప్ట్ స్కూల్, రామలింగాపురం. 0861-2302821, 2303677, 9912343818, 9912343835. |
| ఒంగోలు | నారాయణ జూనియర్ కాలేజి, కోర్ట్ సెంటర్. 08592-223082, 9912343858, 9912343859. |
| ప్రొద్దుటూరు | గీతాంజలి పబ్లిక్ స్కూల్, నెహ్రూనగర్. 9440742639, 9912343838. |
| మదనపల్లి | గవర్నమెంట్ బాలికల కాలేజి, టిటిడి కళ్యాణ మండపం ఎదురుగా. 9440548236, 9912343833. |



6th class 1st Step
7th class 2nd Step
8th class 3rd Step
9th class 4th Step
10th class 5th Step
11 Jr. Inter 6th Step
12 Sr. Inter 7th Step

Admissions for Classes VI to X
Day & Residential

**NARAYANA CONCEPT SCHOOL**
An Exclusive campus for 7 yrs. IIT + Olympiad Programme
Rameshreddy Nagar, NELLORE. Ph : 0861-2303677, 88.





శ్రీ శ్రీనివాసా పరబ్రహ్మణే నమః

## శ్రీ ప్రసన్న వేంకటేశ్వరస్వామి వారి దేవస్థానము

కొండబిట్రగుంట, బోగోలు మండలం, నెల్లూరు జిల్లా.

**బ్రహ్మోత్సవములు 26-2-2007 నుండి 4-3-2007 వరకు**

28-2-2007 హనుమంతసేవ
1-3-2007 గరుడసేవ
2-3-2007 మ్రొక్కుబడులు, తెప్పోత్సవం, గజవాహన సేవ
3-3-2007 ఉ॥ శ్రీవారి కళ్యాణమహోత్సవం మ॥ రథోత్సవం
4-3-2007 ఏకాంత సేవ

సాంస్కృతిక కార్యక్రమములు
స్థానిక కళాకారులచే నాటక ప్రదర్శన
టి.టి.డి.వారిచే అన్నమాచార్య కీర్తనలు
నాద స్వర కచ్చేరి
యమ్.యస్.ఏ.శంకర నారాయణ మన్నార్‌గుడి, తిరుప్పూర్ వారిచే
పౌరాణిక నాటక ప్రదర్శన
(శ్రీ రామాంజనేయయుద్ధం, సత్యహరిశ్చంద్ర
(వారణాసి సీను, దైవపాక్షానం (యుద్ధ సీను))
పాడుతా తీయగా ఆర్కెస్ట్రా, నెల్లూరు వారిచే పాట కచ్చేరి

03.03.2007 శనివారం
స్వామి వారి కళ్యాణోత్సవం సందర్భంగా అల్లూరు శాసనసభ్యులు కాటంరెడ్డి విష్ణువర్ధన్‌రెడ్డి గారు ప్రభుత్వం తరఫున స్వామి వారికి పట్టు వస్త్రాలు, తలంబ్రాలు సమర్పించెదరు.
కళ్యాణ మహోత్సవమునకు టి.టి.డి. ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి గారు విచ్చేయుదురు.

**భక్తులెల్లరు విచ్చేసి శ్రీస్వామివారిని దర్శించి తరించండి**

కె.పాండురంగారెడ్డి, కార్యనిర్వహణాధికారి
పి.టి.జగన్నాథన్, ఛైర్మన్ మరియు పాలకమండలి సభ్యులు


Edited, Printed and Published by N. Dolendra Prasad. Ph: 091-861-2327354, Offset Printing at Zaminryot Press, Nellore.